# మూడో సారి అధికారంలోకి రావడం ఖాయం



ఆదయ్యనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బీఆర్ఎస్ నాయకులు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి
- డిప్యూటీ స్పీకర్ టి. పద్మారావును కలిసి ఓటు అభ్యర్థించిన మంత్రి తలసాని

మారేడ్‌పల్లి, నవంబర్ 2 : రాష్ట్రంలో మూడవ సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలో మోండా డివిజన్ పరిధిలోని సాంబ మూర్తినగర్, ఆదయ్యనగర్, గ్యాస్‌మండి తదితర ప్రాంతాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ...కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను మంత్రి కోరారు. మంత్రి పుట్టి పెరిగిన బస్తీ ఆదయ్యనగర్ లో ఎన్నికల ప్రచార ంలో భాగంగా ప్రతి ఇంటి వద్ద శాలువాలు కప్పి, నుదుట బోట్టు పెట్టి మంగళ హారతులు పట్టి మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రిని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ తమ ఓట్లు మొత్తం మీకే అంటూ ప్రతి ఇంటి కుటుంబ సభ్యులు వాగ్దానం చేశారు. సూమారు 3 గంటల పాటు మంత్రి ప్రతి గల్లీ లో ఇంటింటికి వెళ్లి ప్రచారంలో పలువురిని కలిసి కుటుంబ సభ్యుల్లో ఒకరిగా కలిసి పోయారు. ఈ సందర్భంగా పలువురు తమ వ్యక్తిగత సమస్యలను మంత్రికి విన్నవించుకోగా... మీకు నేనున్నానంటూ మంత్రి భరోసా కల్పిస్తూ ముందుకు సాగారు.

**బీఆర్ఎస్ పథకాలు, అభివృద్ధి పనులే గెలిపిస్తాయి..**

రాష్ట్రం ఏర్పడిన తర్వా త సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభు త్వం సంక్షేమ పథకాలే తిరిగి తమను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని చెప్పారు. మూడవ సారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే సిలిండర్ 400 రూపాయాలకు ఇవ్వడం జరుగుతుందని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని అనేక పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. తాను పుట్టి పెరిగిన ఆదయ్యనగర్, సాంబమూర్తినగర్‌లలో ప్రజల అవసరాలు, ఇబ్బందులు తెలుసునని...వాటిని అన్నింటిని పరిష్కరించానని చెప్పారు. ముఖ్యంగా స్థానికంగా కోట్ల రూపాయాల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా గ్యాస్ మండిలో వాలీ బాల్ క్రీడ మైదానం అభివృద్ధి, ఆదయ్యనగర్‌లో డిజిటల్ లైబ్రరీ నిర్మాణం వంటి అనేక పనులు చేపట్టినల్లు తెలిపారు. స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, మహేష్ యాదవ్, నాయకు లునాగులు, రాములు, ఒదెల సత్యనారాయణ, హన్మంతరావు, జయరాజ్, మధు, ప్రమోద్, మహేష్‌యాదవ్, మహేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా చిన్నారులను హత్తుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



చిన్నారులకు హాయ్ చేబుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



కారు గుర్తుకు ఓటు వేయాలని మహిళను అభ్యర్థిస్తున్న మంత్రి తలసాని



ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక బస్తీ వాసులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప



నేనున్నాను అంటూ ఓ వృద్ధురాలికి భరోసా ఇస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

## ప్రభుత్వం అన్ని మతాలకు సమ ప్రాధాన్యత



బోయిగూడ క్రైస్తవ శ్మశానవాటిక ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి తలసాని

బన్సీలాల్‌పేట్, నవంబర్ 2 : తమ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రతి ఏటా నవంబర్ 2వ తేదిన జరుపుకునే 'ఆల్ సోల్స్ డే' (సకల ఆత్మల దినం) సందర్భంగా గురువారం పెద్ద ఎత్తున క్రైస్తవులు తమ పూర్వికుల సమాధులకు నివాళిలర్పించారు. న్యూబోయిగూడలోని క్యాథలిక్, వెస్లీ, బాప్టిస్ట్ క్రైస్తవుల శ్మశానవాటికలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మేరీ మాత విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళిలర్పించారు. శ్మశానవాటికల అభివృద్ధికి రూ.1.35 కోట్ల నిధులను కేటాయించినందుకు, ప్రహరీ నిర్మాణం, లోపల చెత్తా చెదారం తొలగింపు, అదనంగా హెలోజెన్ లైట్లు ఏర్పాటు చేయడం, గోడలకు పెయింటింగ్ వేయించడం, పనులను సకాలంలో పూర్తి చేయించినందుకు క్యాథలిక్ చర్చి ఫాదర్లు మంత్రి తలసానికి ధన్యవాదములు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు జీ.పవన్‌కుమార్ గౌడ్, వెంకటేశన్ రాజు, శ్రీకాంత్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేటి నుంచి నామినేషన్లు షురూ..

బేగంపేట్ నవంబర్ 2: సనత్‌నగర్ నియోజకవర్గంలో నేటి నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్‌లను స్వీకరించనున్నట్లు సనత్‌నగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిషన్‌రావు తెలిపారు. అందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికల జరగనున్నాయని అన్నారు. సనత్‌నగర్ నియోజకర్గానికి సంబంధించి మారేడ్‌పల్లిలోని జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఉన్న బేగంపేట్ సర్కిల్ కార్యాలయంలో అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేయాలని సూచించారు. నామినేషన్‌ల స్వీకరణకు గడువు ఈ నెల 10వ తేదీన ముగుస్తుందని అన్నారు. ఇతర వివరాలకు ఎన్నికల రిటర్నంగ్ అధికారి కిషన్‌రావు ఫోన్ నంబర్ 73370 55563. బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్ ఫోన్ నంబర్ 91542 95263లో సంప్రదించాలని వారు కోరారు.

## తలసానికి మద్దతుగా ప్రచారం ..



తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్. శేషుకుమారి, పార్టీ శ్రేణులు. – అమీర్‌పేట్, అక్టోబర్ 2



కృష్ణనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్, పార్టీశ్రేణులు. –బేగంపేట్ నవంబర్ 2



బన్సీలాల్‌పేట్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ నాయకులు – బన్సీలాల్ పేట్